## ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా, కర్నూలు

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా విభాగం (సహిత విద్యా విభాగం)

## పత్రికా ప్రచురణ

సమగ్ర శిక్షా, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని భవిత కేంద్రాల్లో 2023-2024 సంవత్సరమునకు నియామక ప్రక్రియ కొరకు ఖాళీగా ఉన్న సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ పోస్ట్ లకు 279 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవడం జరిగినది. వారిలో మానసిక వికలాంగుల విభాగము క్రింద 94 మంది మరియు వినికిడి లోపం / దృష్టి లోపం విభాగము క్రింద 185 మంది అభ్యర్థులు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవడం జరిగినది. వారిలో నుంచి 1:5 ప్రకారం అభ్యర్థులను అసలు (ఒరిజినల్) ప్రతులు ధృవీకరణ కొరకు సమగ్ర శిక్షా, కర్నూలు జిల్లా కార్యాలయమునకు 05.10.2023 తేదీన అభ్యర్థులు హాజరు కావలసినదిగా కోరడమైనది. అభ్యర్థులు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు గజిటెడ్ అధికారి ధృవీకరణ సంతకంతో పాటు భారతీయ పునరావాస మండలి (ఆర్.సి.ఐ) నందు నమోదు చేసుకొన్న ప్రతిని తప్పక సమర్పించవలెను. రెండు సెట్ల ధృవీకరించబడిన జిరాక్స్ కాపీలు ఒక ప్రత్యేకమైన కవరులో ఉంచి ధృవీకరణ కమిటీకి అందజేయవలెను. అసలు (ఒరిజినల్) ప్రతులు గజిటెడ్ అధికారి సంతకంతో భారతీయ పునరావాస మండలి (ఆర్.సి.ఐ) నందు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే సహిత విద్యా వనరుల ఉపాధ్యాయుల పోస్ట్ లకు అర్హులు అని తెలియజేయుచున్నాము. (ఆర్.సి.ఐ) ధృవీకరణ పత్రము మరియు సంబంధిత అసలు (ఒరిజినల్) ప్రతులు నకిలీవి అని ధృవీకరించబడినచో అట్టి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడునని మరియు ఈ నియామక ప్రక్రియకు అనర్హులుగా ప్రకటించబడునని తెలియజేయడమైనది. సహిత విద్యా వనరుల ఉపాధ్యాయులు (మానసిక వికలాంగులు, వినికిడి లోపం / దృష్టి లోపం) ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తున్నామని తెలియజేయుచున్నాము. ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరములు మరియు ఎంపికైన 1:5 అభ్యర్థుల వివరములు rvmssakurnool.blogspot.in నందు పొందుపరచబడినవి. నియామక ప్రక్రియ పారదర్శకంగా మరియు గౌరవ సంయుక్త కలెక్టర్, కర్నూలు వారి ఆధ్వరంలో జరుగును అని డా.కె.వేణుగోపాల్, అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, ఎ.పి సమగ్ర శిక్షా, కర్నూలు వారు ప్రతికా ప్రకటనలో అభ్యర్థులకు తెలియజేయడమైనది.

అదనపు పథక సమన్వయ కర్త

ఆ.ప్ర. సమగ్ర శిక్షా

కర్నూలు.

ప్రచురణ నిమితం అన్ని ప్రముఖ దిన పత్రికలకు.

Scanned with CamScanner